వేసవికాలం ... నుదుటి మీది చెమట బిందువుల్ని తుడుచుకుంటూ అదేపనిగా ఆలోచిస్తున్నారు అమర్‌నాథ్. ముందురోజు కోయగూడెంలో టేప్‌రికార్డు చేసిన గిరిజన కార్యక్రమాన్ని చక్కని నేపథ్య సంగీతంతో ప్రసారం చేయటం గురించి ...

ఆ కొండ ప్రాంతాలు ... పచ్చని పొలాలు చిన్న చిన్న సెలయేర్లు. విల్లమ్ములు చేతబట్టి వేటాడే కోయదొరలు, ఆప్యాయతతో పలుకరించి ఇచ్చిన స్వచ్ఛమైన పుట్టతేనె. తాను వెంట తీసుకు వెళ్ళిన రొట్టెల్ని తేనెతో తినటము ... వాళ్ళ మనసులలానే ఆ తేనె కూడ ఎంతో మధురంగా వుంది. ఆ ఆలోచనలతో వున్న అమర్‌నాథ్‌కు దాహం ఎక్కువై అప్పుడే ఫైళ్ళు టేబిల్ మీద పెట్టి పోతున్న సీనయ్యను "మంచినీళ్ళు కావాల"ని అడిగారు.

"చూడండి — మా పని ఫైళ్ళు ఒక చోట నుండి మరోచోటికి తీసుకు వెళ్ళి పెట్టటం మంచినీళ్ళు ఇవ్వటంకాదు" కఠినంగానే చెప్పాడు.

అమర్‌నాథ్ తిరిగి చెప్పిన సమాధానం చిరునవ్వు మాత్రమే!

"చూశారా నా తడాఖా! ఒక్క సమాధానం చాలు. తిరిగి ఏమైనా అనగలిగారా? తోటి బంట్రోతుల్ని రెచ్చగొడుతున్నాడు" సీనయ్య.

"ఏ వంతు వచ్చింది. నువ్వు విన్నావు. వాళ్ళ వంతు కూడ ఒకప్పుడు వస్తుంది. వాళ్ళు కూడ మనల్ని అంటారు. అదే తట్టుకోగలగాలి. పెద్దల్ని ఎదిరించామని సంబరపడి పోకూడదు. ఆ సంబరపాటు ఒకప్పుడు మన పాలిట శత్రువై కూర్చుంటుంది. అంతకూ ఇదీ ఒకపనేనంటావా? డిపార్టుమెంటుల్లో వెట్టి చాకిరీ! బట్టలుతకడం, నీళ్ళు తోడటం, పిల్లల్ని బడికి దిగపెట్టడం, బజారు పని, ఎంత రాత్రయినా ఇంటికి పొమ్మనేవారుండరు. వాడి కింటి దగ్గర పెళ్ళాం పిల్లలున్నారనే ధ్యాస కూడ వాళ్ళకుండదు. మనిషిని జీవితాంతం రాచి రంపాన పెడుతుంటారు... వెధవ మనిషి జన్మ కన్న పశు జన్మ నయమని పిస్తుంది" హితబోధ చేస్తున్నాడు రేపో మాపో రిటైరు కాబోతున్న ముసలి బంట్రోతు.

"పెద్ద పనులు చెప్పకముందే చిన్నపనుల దగ్గరే నొక్కి పారేస్తుండాలి" సీనయ్య కొంటెగా మీసాన్ని సవరించుకున్నాడు.

... ... ... ...

"రోజులా కాకుండ ఇవాళ అదోలా వున్నారేం" భార్య ప్రశ్న.

"నే అదోలా వున్నానా?... రోజులానే వున్నానే! ప్రత్యేకంగా నాలో ఏదో మార్పు గ్రహించి వుంటావు సరోజా!... మంచినీళ్ళు కావాలి"...

మంచినీళ్ళు త్రాగుతూ విజయవాడలో పాప పుట్టిన రోజు పురస్కరించుకుని ఓ మిత్రుడిచ్చిన కానుక పీళ్ల పంచిని చేతిలోనికి తీసుకున్నాడు



"'సరోజా' రోజూ మంచినీళ్ళు యీ వాటర్ బాటిల్‌తో నాతోపాటు తీసుకు పోతుంటాను వేసవి కాలం. విపరీతమైన దాహం. సీటు దగ్గరసా వుంటే అవసరం వచ్చినప్పుడు తాగవచ్చు. లోపవున్న పైపులు కూడ అప్పుడప్పుడు వెడిపోయి చాల ఇబ్బంది పడిపోతున్నాం......"

"మాశావటోయ్ పెద్ద బంట్రోతూ! మన తడాఖా! అమర్‌నాథ్ గారు చేతిలో వాటర్ బాటిల్, ఫ్లాస్కులో కాఫీతెచ్చు కున్నారు. యీ సెక్షన్‌లో వుండి నేను మావాడికి బుద్ధి చెప్పాను. మీసెక్షన్‌లో మీరు కూడ ఇలానే చెప్పాలి తెలుసా?" సీనయ్య మాటలకు పెద్ద బంట్రోతు నవ్వాడు.

ఆ నవ్వులో ఎన్నో రాటుపోట్లు ప్రతిధ్వనించాయి....

రోజులు మందుగా సాగుతున్నాయి.

అమర్‌నాథ్ చక్కని కార్యక్రమాలను ఎన్నుకుంటూ సాంకేతిక సిబ్బంది సహాయంతో ప్రసారం చేస్తూ శ్రోతలమన్ననలు పొందుతున్నారు. శ్రోతల లేఖల్లోకూడా అమర్‌నాథ్‌దే పైచేయి అని నిరూపించుకుంటున్నారు.........

గుమస్తాల ఖాళీలను భర్తీచేయటానికి బంట్రోతులుగా పనిచేస్తున్నవారికి మూడు స్థానాలు కేటాయించారు. ఆ సర్క్యులర్ మీద సంతకాలు చేయించమని అమర్‌నాథ్ సీనయ్యకు చెప్పారు. తక్కిన బంట్రోతు లందరూ చదలేని వారైనా ఒక్క సీనయ్య మాత్రమే పదోతరగతి వరకూ చదివినవాడు. ప్రశ్నాపత్రం కాస్త శ్రద్ధలో చదివిరాస్తే గుమస్తాగిరీ చేరుకోగలడు చదివి సంతకం చేస్తున్న సీనయ్య అమర్‌నాథ్ ముఖం వైపు చూస్తున్నాడు

గడియారం ద్విగుణంగా గంటకొట్టింది అమర్‌నాథ్ సీనయ్య ముఖంవైపుచూశారు

"అప్లికేషన్ పూర్తి చెయ్యి. కొద్దిపాటి శ్రద్ధ అడిగిన దానికి సరైన సమాధానం రాసే నాలు సాధిస్తావు. దీనికి నిదర్శనం ఆ వీ శుభ సూచకంగా కొట్టిన గంట!"

"ముందు తమరు పనిచేసిన కేంద్రంలో వున్న బంట్రోతులకు తరిఫీదు ఇవ్వటము నమూనా పేపర్లు తయ్యారుచేసి ఇవ్వటము.. మా వరకూ వచ్చింది సార్! సత్యనారాయణను తమరే తరిఫీదు చేశారట! అక్కడ గుమస్తా అయి ఇక్కడకు వచ్చాడు. ఆయన ద్వారా విన్నాం" అంటూనే గ్లాసుతో చల్లని మంచినీరు టేబిల్ మీద ఓ ప్రక్క పెట్టాడు.

ఆఫీసు పని చూసుకుంటూ ఇటు నటు తిరుగుతూ సీనయ్య కనిపెడుతూనే వున్నాడు. తాను పెట్టిన నీళ్ళు అమర్‌నాథ్ గారు త్రాగుతారా అని. సాయంత్రం పని పూర్తయిన వరకూ ఆ నీళ్ళక్కడే వున్నాయి. సంతకాలైనతర్వాత ఎవరి ఫైల్సు వారికివ్వటం జరిగింది.

గ్లాసులోని నీళ్ళను క్రోటన్సు మొక్కకు పోశాడు సీనయ్య. సీటు నుంచి లేచి ఇంటికి పోతూ చూసి "ఆ మొక్క పెరిగినట్టు నువ్వు కూడ ఉద్యోగరీత్యా పెరుగుతావు" అనుకుంటూ అమర్‌నాథ్ వెళ్ళిపోయారు.

సీనయ్య మనసు మనసులో లేదు.

బంట్రోతుగా వుండి పరుషంగా అధికారి నన్న మాటలు గుర్తుకు తెచ్చుకుంటున్నాడు.


"అవును కొన్ని ఆఫీసుల్లో వెట్టిచాకిరీ! ఎంతపని చేసినా తృప్తిపడని ఆఫీసర్ల భార్యలు, వారు చెప్పే చాడీలు తద్వారా కలిగే చిక్కులు బాధలు ... అవును ... అయనగారు తలంచు కుంటే నా మీద ఏ చర్య ఐనా తీసుకోవచ్చు. ఏదైనా దొంగతనం అంటగట్టగలరు. పెట్టుకున్న అప్లికేషన్ ముందుకు పోకుండ చెయ్యగలరు" విపరీతంగా బాధపడి పోతున్నాడు సీనయ్య ...

"యీ నమూనా పేపర్లు చూడు. సత్యనారాయణను ఓ గంట ఇంటివద్ద కలుసు కుంటుండు. కష్టపడి చదివితే తప్పక గుమస్తావు కాగలవు నా మాటకు తిరుగు లేదు. ఇదేమాట తక్కిన బంట్రోతుల విషయంలో అనలేను. కారణం పాతకాలం వాళ్ళు. పట్టుమని నాలుగు ఇంగ్లీషు మాటలు రాయలేరు."

భుజం తట్టుతున్న అమర్‌నాథ్‌ని చూస్తూ సీనయ్య నిలువునా నీరైపోయాడు.

పెద్ద బంట్రోతు తనవైపు చూస్తున్న చూపుకు మరీ తట్టుకోలేక పోతున్నాడు.

సత్యనారాయణ సహకారంతో గుమస్తా పరీక్షలకు కష్టపడి చదివాడు. రాని విషయాలు అమర్‌నాథ్‌గారిని అడిగి తెలుసుకున్నాడు. అంచనా ప్రకారం పరీక్షకు వెళ్ళి నెగ్గుకు రాగలిగాడు సీనయ్య. అమర్‌నాథ్ సీనయ్యను పిలిచి కరచాలన చేసి ఆయనను నఖ శిఖ పర్యంతం చూశారు. ఎదురుగావున్న మంచి మనిషి అద్దంలాంటి అమర్‌నాథ్‌లో ఏం చూడగలిగాడో ఏమో సీనయ్య అర గంటలో తిరిగి వచ్చాడు. ఆ బుగ్గ మీసాలు బుల్లి మీసాలై పోయాయి. విర్రవీగుతున్న చెంపలు చెవుల స్థాయికి పారిపోయాయి. విగ్గులాంటి తల మామ్మూలు మగాడి తలగా మారిపోయింది. పెద్ద



Learn ADMISSION OPEN
RADIO
AT HOME (ENGLISH, KANNADA & TAMIL MEDIUM)
Short term Course in Radio Engg. Duration 8 months
Transistor Course duration 3 months
American Method of Postal Tuition
Every one has to assemble a radio and IREE supplies Radio Kit, Transistor Kit, Text books, Tools, Printed notes etc.; with clear instruction charts. For further details, prospectus, application forms write to Principal, IREE, Southend Road, Bangalore-4 with Re. 1/- M. O. or postal stamps.
Principal K. L. V. Iyer.




# మంచినీళ్ళు కావాలి !

బంట్రోతు చిన్న బంట్రోతులూ తలో మాట అనుకుంటున్నారు.

సీనయ్యను అమర్‌నాథ్ చూడవేలేదు. ఏవో కార్మికుల కార్యక్రమం సవరించుకోవటములో నిమగ్నులై వున్నారు...

గుమస్తాలకూ తదితరులకూ సంతోషం కొద్దీ సీనయ్య తేనీటి విందు ఇచ్చాడు. అందరూ వచ్చారు. అమర్‌నాథ్ రాలేదు. గవర్నర్‌గారి పర్యటన సందర్భంలో జరూరుగా వెళ్ళవలసి వచ్చింది.

సీనయ్య మనసు తృప్తిగా లేదు. అందరూ వచ్చి ఆయనగారు... తన ఉన్నతి కోరిన వారు రాకపోయినందుకు మనసులో బాధపడుతున్నాడు.

ఆయన గారికి పెట్టిన టీచల్లారి పోయింది, గ్లాసుతో నీళ్ళు అలానే వున్నాయి. ప్లేట్లలోని బిస్కట్లు దీనంగా చూస్తున్నాయి

అంధకారాకారుర్ని స్టుడియోకు తీసుకువచ్చే చిన్నపిల్లాడికి బిస్కట్లిచ్చి గ్లాసులో మిగిలిన నీళ్ళను క్రోటన్స్ మొక్కకు పోశాడు.

అమర్‌నాథ్ మాటలు మళ్ళీ స్పష్టంగా వినిపిస్తున్నాయి—

"ఈ మొక్క దిన దినం ఎదిగినట్లే నీవు నీ ఉద్యోగంలో ఎదగాలి సీనయ్యా !"

"....పాపం ! శాంతంగా మంచి నీళ్ళు కావాలన్నారు. మధువు మాణిక్యాలడగలేదు. ఇంటికివచ్చి వెట్టిచాకిరీ చెయ్యమనలేదు"

నిరుత్సాహంగా ఇంటికి చేరుకున్నాడు

"మంచినీళ్ళు కావాలి"

భార్య తెచ్చిన మంచినీళ్ళను త్రాగుతూ అమర్‌నాథ్ గారే త్రాగుతున్నట్లు తృప్తి పడుతున్నాడు సీనయ్య.


"రేపటి నుంచి కుర్చీలో కూర్చునే ఉద్యోగం. నిన్నటివరకూ అందరకూ కుర్చీలు వేసి వుండేవారు. ఫైల్సు పెట్టేవారు. మంచినీళ్ళు కావాలంటే ఇస్తుండేవారు. రేపటినుంచీ మీరే బంట్రోతులకు బెల్ కొట్టి మంచినీళ్ళు కావాలని ఆర్డర్లు జారీచేస్తుంటారు."

భార్యమాటలకు పుండును పుల్లతో కెలికినట్లయింది సీనయ్యకు.

"మంచి నీళ్ళు కావాలి" ఆ వాక్యాన్ని ఎన్నోసార్లు మనసులో ఉచ్ఛరించుకుంటూ అమర్‌నాథ్‌కు పాదాభివందనం చేస్తున్నాడు...

"అన్నీ సవ్యంగా బాగానే వున్నాయి సార్ ! మా ఊరు కదా. ఇక్కడ గుమాస్తా ఖాళీ

# సంస్కృతి – సంస్కారము




సూత్రాల దృష్టిని చూస్తే సంస్కృతి, సంస్కారం ఒక్కటె అని తోస్తుంది. సం + కృతి=సంస్కృతి అయింది. సం + కారము=సంస్కార మయింది. 'అలంకృతి - అలంకారం' అనే రెండు పదాలూ ఒకే అర్థం లోనే వాడబడుతున్నవి కదా! అలాగే ఇవన్నీ - అని అనిపిస్తుంది. కాని ఇవి వేర్వేరు అర్థాల లోనే వాడుకలో ఉంటున్నవి.

సంస్కారం అనే పదం సూత్ర యుగం నుంచీ ప్రసిద్ధంగా ఉన్నది. మానవుల వివిధ కర్మలను గురించి వివరిస్తూ నలభై సంస్కారాలు ఉన్నట్లుగా ''చత్వారింశతా సంస్కారైః సంస్కృతః'' అనే ధర్మ సూత్రం తెలియ జేస్తున్నది.

నూతనంగా వచ్చిన యీ 'సంస్కృతి' పదానికి వేర్వేరు విధాల అర్థం చెపుతున్నారు. పరిజ్ఞానం అనే అర్థంలో (Culture) కొందరు వాడుతున్నారు. నాగరికత అని కొందరి అభిప్రాయం. ఆయా జాతుల ఆచార వ్యవహారాలూ, అలవాట్లూ, సంప్రదాయాలూ వాటి సంస్కృతి అని కొందరి అభిప్రాయం, ఇదమిత్థమని స్పష్టంగా ఎవ్వరూ నిర్ణయించ డం సాధ్యం కానట్లు తోస్తున్నది. అయినా యీ పదాన్ని వాడడం ఘనతగా చాలామంది భావిస్తున్నారు. వాఙ్మయం గురించి ఉపన్య సించినా, ఇతరవిషయాలలో అభివృద్ధినిగురించి మాట్లాడినా యీ పదం దొర్లుతూనే ఉంటుంది. దీన్నిగురించి కొంత ఆలోచించ వలసే ఉన్నది.

సంస్కారం ప్రత్యేకవ్యక్తికిసంబంధించినది. సంస్కృతి సంఘానికి సంబంధించినది.

సంస్కృతివలెనే సంస్కరణం అనే మాట కూడా మిక్కిలి వ్యాప్తిలో ఉన్నది. సంఘంలోని పాతపద్ధతులనూ, సంప్రదాయాలనూ విడిచి, కొత్తపద్ధతులనూ, అలవాట్లనూ - సంఘాభి వృద్ధికి తోడ్పడేవాటిని ప్రవేశపెట్టడం ఈ సంస్కరణ. అయితే ఈ సంస్కరణానికీ, 'సంస్కృతికీ'భేదం ఉన్నది. 'సంస్కార' పదం కంటె 'సంస్కృతి'అన్నది బలవత్తరమైనది.

మానవునికి మన ప్రాచీనులు ఏర్పరచిన సంస్కారాలు ఉన్నా, లేకపోయినా సంస్కృతి అవసరం. సంస్కృతి ఒకే కట్టుబాటునకు ప్రతీక. కట్టుబాటు లేక తెగిపోయిన గాలిపటం వలె తిరిగే వ్యక్తి తాను బాగుపడలేడు; సంఘాన్ని బాగుచెయ్యలేడు. ఒక్కొక్క ప్రాంతానికీ ఒక్కొక్క విధమైన నాగరికత, అలవాట్లు, కట్టుబాట్లు ఉంటాయి, అవే ఆ ప్రాంతీయుల ప్రత్యేకతను కళ్లకు కట్టినట్లు చూపుతాయి.

కాలాన్నిబట్టి ఇతరములతో పాటు సంస్కృతి కూడా మార్పు చెందుతుంది. ఆ మార్పు సంఘానికి మేలుకూర్చే విధంగా ఉండాలి. సంస్కృతిని గురించి మాట్లాడేవారి దృష్టి, అభివృద్ధిమీదనే ఆధారపడి ఉంటుంది. సమాజాభివృద్ధికి ఉపయోగించని సంస్కృతివల్ల ప్రయోజనం వుండదు.అట్టి సంస్కృతి లేకుండా ఉంటేనే ఎంతో మేలని అనిపిస్తుంది.

---

వుందని తెలసింది. అందుకు గాను కాగితం పెట్టుకుంటాను. తనుకు తెలిసిన వారు చాలమందున్నారు. తప్పక సహాయం చేయాలి సార్ !''

''అలాగే సీనయ్యా! తప్పక చేస్తాను – ఇష్టంలేనివారిని ఎవరినో వేసి బాధపెట్టేకన్న మీ ఊరు సంతోషంగా కాలం గడపవచ్చు. ఉన్న ఊర్లో నాలుగు డబ్బులు మిగిలించి కూడబెట్టు – ఖర్చు తగ్గించు – పిల్లల భవిష్యత్తు చూసుకో'' మంచి మనసుతో దీవించి చేసిన పని.

సీనయ్యకు కడప వేసినట్లుగా కాగితాలు వచ్చాయి ...

సంతోషంగా అందరివద్ద సెలవు పుచ్చు కుని స్టేషన్‌కు బయలుదేరాడు. అందరివద్దా సెలవు పుచ్చుకున్నాడు. గాని తనకు భిక్ష ప్రసాదించిన అమర్‌నాథ్ జాడ కనుపించటం లేదు.

ఇరవైసూత్రాల పథకంపై కాలేజీ వాళ్లేర్పాటు చేసిన గోష్ఠిలో పాల్గొని కేంద్రానికి కావలసిన కార్యక్రమం తయారు చేయటానికి హుటాహుటి పోవలసి వచ్చింది అమర్‌నాథ్‌కు.

ఏం చేయలేని పరిస్థితిలో ఆయన ఆఫీసు గదిలో టేబిల్ మీద ఓ గ్లాసులో నీళ్లు దానిమీద మూతపెట్టి (కోటను) మొక్కకు ఆఖరు సారిగా నీరుపోసి వచ్చాడు.

స్టేషన్‌కు ఒకరిద్దరు బంట్రోతులు తెలిసిన గుమస్తాలు వచ్చారు. అందరితోనూ ఆఖరుసారిగా మాట్లాడుతున్నా అమర్‌నాథ్ గారిని చూడలేకపోయానే అని సీనయ్య బాధ పడుతున్నాడు.

దూరం నుంచే చేతులూపుతూ అమర్ నాథ్ స్టేషన్‌లో అడుగు పెట్టారు

సీనయ్య ఆనందాని కంతులేదు. కాళ్లకు వందనం చేశాడు.

ప్రక్కనుంచే పోతున్న గోల్డ్‌స్పాట్‌ని తీసుకుని స్వయంగా విప్పి ''తప్పక పుచ్చు కోండి సార్'' అని దీనాతి దీనంగా వేడు కున్నాడు.

''తిపి తగిలిందో మళ్లీ గొంతు గురగుర, రాత్రంతా దగ్గు – మిగిలిన ప్రోగ్రాం రామా రావు గారికి అప్పజెప్పి పరుగు పరుగులమీద వచ్చాను– దాహంగా ఉంది. మంచినీళ్లు కావాలి. అదిగో రైల్వేవాళ్ల ధర్మమూ అని ఆ పైప్‌లో ఐస్ నీళ్లు– గ్లాసులో త్వరగా తీసుకురా! రైలు కదిలే సమయం కావస్తోంది''

సీనయ్య స్వయంగా తెచ్చిన మంచినీళ్లను తృప్తిగా త్రాగారు.

రైలు కూతతో బయలు దేరటానికి బండెక్కిన సీనయ్యకు ఖాళీ గ్లాసు కాదు అమర్‌నాథ్ అందించింది. అందులో తన కోసం విప్పి వుంచిన గోల్డ్‌స్పాట్ నింపి మరీ ఇచ్చారు.

రైలు కూతలో కూడ మంచినీళ్లు కావా లన్న ధ్వని ప్రతిధ్వనిస్తోంది.